గాంధీభవన్‌లోని పంచారతులవిభాగం కార్యాలయంలో శ్రీ శ్రీకాల తిరుపతి రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ భట్టరాజ సంఘం ఏర్పాటు చేయబడింది. అధ్యక్షుడు : శ్రీ నరవ్వతి శేషంరాజు. ఉపాధ్యక్షులు : శ్రీ పోరంగి వెంకటరాజు, శ్రీ దగళి నరసింహరాజు, ప్రధాన కార్యదర్శి : శ్రీ కూరపాటి నారాయణరాజు, సహాయ కార్యదర్శి: శ్రీ పి. బలరామరాజు, కోశాధికారి: శ్రీ తంగెళ్ళ సోమరాజు, ఆర్గనైజర్ శ్రీ శ్రీకాల తిరుపతిరాజు, కార్యవర్గ సభ్యులు: శ్రీయుతులు విద్యాధరణి జయరామరాజు, పి. హెచ్. జనార్దనరాజు ఎస్. యాదయ్యరాజు, కె. వెంకటేశ్వరరాజు, కొప్పర్తి కోటంరాజు.

శ్రీనగర్ ఉపగ్రహ కేంద్రానికి నిప్పు : దుండగుల చర్య

శ్రీనగర్, అక్టోబరు 18

ఇక్కడ హర్ పర్వత్‌లోని తంతి, తపాలాశాఖ అధ్వర్యంలని ఉపగ్రహ వార్తా ప్రసార కేంద్రాన్ని తగులబెట్టడానికి కొందరు దుండగులు విఫల యత్నం చేశారు.

వారు ఆ కేంద్రంలోని ఇంజను రూముకు నిప్పుపెట్టారు. మంటలను చూచి చౌకీదారు కేకలు పెట్టాడని, వెంటనే మంటలను ఆర్పివేయడం జరిగిందని తంతి-తపాలాశాఖ ప్రతినిధి ఒకరు తెల్పారు. దుండగులు ఏడుగురు ఉన్నారని, వారు ఇంజను గదిలో రెండు ఇంజన్లపై డీజిల్‌పోసి వాటికి నిప్పు పెట్టారని ఆయన చెప్పారు.

ఆ దగ్గరలో నివసిస్తున్న ముగ్గురు పేషీలు ఎరుగెత్తుకుని వచ్చారు. అయితే దుండగులు తప్పించుకు నాశిపోయారు.

దుండగులు, తత్ఫలితంగా కలాలలో వచ్చారని చౌకీదారు ఒక్కడే ఉన్నప్పుడు బుధవారం రాత్రి 2.30 గంటలకు ఈ సంఘటన జరిగిందని తంతి-తపాలాశాఖ ప్రతినిధి తెల్పారు.

ఇస్రాయిల్‌పై ఆంక్షలు విధించాలని భారత్ పునరుద్ఘాటన

జాతీయ సమితి అక్టోబరు 18:

ఇస్రాయిల్‌పై ఆంక్షలు విధించాలన్న తీర్మానం ఇటీవల నేలలో 7 వ సమావేశం ఇచ్చిన పిలుపును సమితి మూడవ సంఘ సమావేశంలో భారత్ పునరుద్ఘాటించింది.

సాంఘిక, మానవతా సాంస్కృతిక వ్యవహారాలకు సంబంధించిన సమావేశంలో మాట్లాడుతూ ఆక్రమిత అరబ్ ప్రాంతాలలోని పాలస్తీనా, అరబ్ ప్రజలను ఇస్రాయిల్ అమానుషంగా హింసిస్తోందని భారత ప్రతినిధి శ్రీ ఎం. ఎస్. రామచంద్రన్ అన్నారు.

అయుధ డిపోల పౌర సిబ్బందికి బోనసు

న్యూఢిల్లీ, అక్టోబరు 18:

అయుధ డిపోలలోని పౌర ఉద్యోగులకు, ఇ. ఎం. ఇ. స్టాటిక్ వర్క్‌షాపులలో పనిచేసేవారికి, నావల్ డాక్‌యార్డులో పనిచేసే పౌర సిబ్బందికి 1979-80 నుండి ఉత్పత్తితో ముడి పెట్టుబడిన బోనస్ ఇస్తారు.

1981-82 వరకు మూడేళ్ళకు దసరా పెండలముందు బోనసు ఇవ్వబడుతుందని అధికార ప్రకటన తెల్పింది. అయుధ డిపోలలోని పౌర సిబ్బందికి 1979--80, 1980--81. 1981-82 సంవత్సరాలకు వరుసగా 24, 25, 29 రోజుల జీతం బోనసుగా ఇస్తారు

తనకా వ్యవహారంపై జపాన్‌పార్లమెంట్‌లో రభస

టోకియో, అక్టోబర్ 18 :

జపాన్ మాజీ ప్రధాని తనకా రాజకీయాలలో కొనసాగాలన్న నిర్ణయంపై ఉద్రేకాలు పెరిగి, పార్లమెంటు కార్యక్రమాలకు ఆటంకం ఏర్పడింది.

తనకా నిర్ణయాన్ని సమర్థించినందుకు ప్రధాని నకసోనె ప్రతిపక్షం, లిబరల్ డెమొక్రాటిక్ పార్టీ సభ్యులకు గురి కావాల్సి వచ్చింది. బాలగేండ్ల జైలు శిక్ష విధించిన అనంతరం కూడా తాను రాజకీయాలనుంచి తప్పుకోదలచలేదని తనకా చేసిన ప్రకటనను లిబరల్ డెమొక్రాటిక్ వర్గాలు తీవ్రంగా విమర్శించాయి. తనకాపై నకసోనె ఆలస్యంగా దుయ్యబట్టాయి.

పార్లమెంటు దిగువ సభలో "తనకాను బహిష్కరించాలని" కోరే తీర్మానాన్ని ప్రతిపాదించ నిర్ణయాల వద్దా అన్న విషయంపై పార్లమెంటు కార్యక్రమాలకు ప్రతిబంధకం ఏర్పడింది. తనకా పార్లమెంటు సభ్యత్వాన్ని వదులుకోవాలన్న తమ తీర్మానాన్ని ప్రతిపాదించ నిర్ణయించకపోతే పార్లమెంటు సమావేశం సాగనివ్వమని ప్రతిపక్షం ప్రకటించడంతో దిగువ సభ పార్లమెంటు సమావేశం మధ్యంతరంగా అగిపోయింది.

సమాజంలో కుళ్ళును కార్టూన్ల ద్వారా చూపండి

హైదరాబాద్, అక్టోబర్ 18 :

కార్టూనిస్టులు సమాజంలోని కుళ్ళును హాస్యయుతంగా ప్రజల దృష్టికి తీసుకు రావాలని అదిపనల్ జడ్జి శ్రీ దిక్షాక్షితులు అన్నారు.

ప్రముఖ చిత్రకారుడు శ్రీ బి. వి. సత్యమూర్తి నుండి పై. ఎం. సి. ఏ.లో కార్టూన్ శిక్షణ పొందిన చిత్రకారులకు సర్టిఫికేట్లు అందజేస్తూ ఆయన చిత్రకారులకు కార్టూన్‌లు గీసే కళలో కూడా శిక్షణ అవసరమన్నారు.

ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన విశ్వసాహితి అధ్యక్షుడు శ్రీ పోతుకూచి సాంబశివరావు సమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీ సత్యమూర్తి, పై. ఎం. సి. ఏ. ప్రోగ్రామ్ కార్యదర్శి శ్రీ సోలమన్ కూడా ప్రసంగించారు. శ్రీయుత శ్రీ ఎ. వి. జనార్దన్‌రావు స్వాగతం చెప్పగా, సభాంతంలో కుమారి ఎం. ఎల్. శేషమ్మ వందన సమర్పణ చేశారు.

కరాచీలో సున్నీ - షియా ఘర్షణలు

కరాచీ, అక్టోబర్ 18 :

పాకిస్తాన్‌లో కెల్లా అతి పెద్ద నగరం కరాచీలో సున్నీ, షియా తెగలకు చెందిన మహమ్మదీయుల మధ్య శుక్రవారం రాత్రి జరిగిన ఘర్షణల్లో ఇద్దరు పోలీసులతో సహా 20 మంది గాయపడారు.

షియాల "శోకదినం" మొహర్రం సమయంలో కరాచీలో రెండు తెగల వారి మధ్య ఘర్షణలు పరిపాటి. గత ఏడాది ఈ ఘర్షణల్లో పదిమంది మరణించారు.

సున్నీల నుంచి హెచ్చరికలు వచ్చినా ప్రభుత్వం ఈ ఏడాది కూడా షియా మొహర్రం ఊరేగింపునకు అనుమతి ఇచ్చింది. సుమారు 2 వేల మంది షియాలు ఒక సున్నీల మసీదు ముందుగా ఊరేగింపుగా వెళుతున్నపుడు సున్నీలు వారిపై రాళ్ళు రువ్వడంతో ఘర్షణలు ప్రారంభమైనాయి.

లైబ్రరీసైన్స్‌లో నెలరోజుల కోర్సు

హైదరాబాదు, అక్టోబరు 18:

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ లైబ్రరీ అసోసియేషన్ అధ్యక్షులో లైబ్రరీ సైన్స్‌లో సర్టిఫికేట్ 1 నుంచి నెలరోజుల కోర్సు నిర్వహించబడుతుంది. పాయంత్రం 5 నుంచి 7 వరకు తరగతులు వుంటాయి. నామాలగుండు, సీతాఫల్ మండీలోని నెహ్రూ హైస్కూల్‌లో తరగతులు జరుగుతాయి. అక్టోబరు 26 వరకు దరఖాస్తులు తీసుకుంటారు.

మున్సిపల్ అధికార్ల నిర్లక్ష్యంవల్ల యాభై గుడిసెలు ధ్వంసం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, అక్టోబర్ 18:

విశాఖపట్నం పురపాలక సంఘం అధికారుల ఉదాసీన, నిర్లక్ష్య వైఖరి ఆ పట్టణం లోని ఎల్మమ్మగుట్ట ప్రాంతంలో 50 ఇళ్ళు కూలి పోవడానికి దారి తీసింది.

ఎల్మమ్మగుట్ట ప్రాంతంలో వివిధ వర్గాల వారికి 1977 వ సంవత్సరంలో 128 ఇళ్ళ స్థలాలు మంజూరు చేసి వారి వద్ద నుండి ఇళ్ళ స్థలాల అభివృద్ధికి కూడా పురపాలక సంఘం ధార్జీలు వసూలు చేసింది.

ఇక్కడ వందమైగా ఇళ్ళు లేదాయి. అయితే పురపాలక సంఘం ఇంతవరకు ఆ ప్రాంతంలో రోడ్లు, వల్లాలు, మురుగు పారుదల వంటి కనీసవసతులు కల్పించలేదని ఆ ప్రాంత వాసులు ఫిర్యాదు చేశారు.

అందువల్ల ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆ ప్రాంతంలోని 50 గుడిసెలు కూలి పోయాయి.

ఇవి ఇలా ఉండగా స్థలాలకు డబ్బు కట్టి పట్టాలెత్తుకొన్న శ్రీ ఎం. రాజయ్య, శ్రీ గఫార్, శ్రీ అగమయ్య, శ్రీమతి లక్ష్మీబాయి, శ్రీమతి సర్వమ్మలకు పురపాలక సంఘం వారు ఇంతవరకు స్థలం చూపలేదని స్థానిక ప్రముఖులు విశాఖపట్నంలో వరద దెబ్బతిన్న ప్రాంతాలను చూపేందుకు హైదరాబాదు నుండి వచ్చిన పత్రికా ప్రతినిధుల బృందానికి ఫిర్యాదు చేశారు.

వాలేసాకు నోబెల్ బహుమతి: నార్వేకు పోలెండ్ అధిక్షేపణ

ఆస్లో, అక్టోబర్ 18,

1983 వ సంవత్సరానికి నోబెల్ శాంతిబహుమతిని శ్రీ వాలేసాకు యివ్వాలని నార్వేజియన్ నోబెల్ సంఘం నిర్ణయించినందుకు పోలెండ్ నార్వేకు తన తీవ్ర అభిక్షేపణ తెలియజేసింది.

శ్రీ వాలేసా నాయకత్వానగల పోలిష్ ట్రేడ్‌యూనియన్‌పై పోలిష్ ప్రభుత్వం ఆంక్ష విధించింది. తమ ప్రభుత్వం ఉపేక్షించిన సంఘపు నాయకుడు శ్రీ వాలేసాకు నోబెల్ శాంతి బహుమతి యివ్వడం తమ దేశపు అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకోవడమే కాగలదని పోలెండ్ స్పష్టంచేసింది.

నార్వేలోని నార్వే రాయబారిని పోలెండ్ విదేశాంగశాఖ తన కార్యాలయానికి పిలిపించి నోటిమాటద్వారా అభిక్షేపణ తెలియచేసింది.

బనగానపల్లిలో సైన్స్ క్లబ్

బనగానపల్లి, అక్టోబర్ 18 :

కర్నూలుజిల్లా బనగానపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల హైస్కూలులో ఇటీవల సైన్స్ క్లబ్ ప్రారంభించారు.

ప్రారంభ సమావేశానికి కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీ షేక్ మహమ్మద్ ముస్తఫా అధ్యక్షత వహించగా క్లబ్ ఏర్పాటుకు కృషి చేసిన ఉపాధ్యాయులు శ్రీ డి. ఉదయప్రకాశరావు, శ్రీ లక్ష్మీనరసయ్యను ఆయన అభినందించారు.

లెక్చరర్లు శ్రీజె అంజనేయులు శ్రీయస్. నాగేశ్వరరావు, టీచర్లు శ్రీయస్. ఎ. బయ్యూమ్, శ్రీకృష్ణప్రకాశరావు ప్రసంగించారు. ప్రారంభంలో విద్యార్థి శ్రీ పి. నాగరాజు ప్రార్థన చేయగా టీచర్ శ్రీ లక్ష్మీనరసయ్య పరిశుభ్రతాప్రాముఖ్యతను వివరించారు. శ్రీ యస్ ఏలియా వందన సమర్పణ చేశారు.

90 నాటికి సార్వత్రిక విద్య : అస్సాం, యూ. పి. వెనుకంజ

న్యూఢిల్లీ, అక్టోబర్ 18:

1990 నాటికి సమస్త ప్రజలనూ అక్షరాస్యులు చేయాలన్న లక్ష్యాన్ని సాధించడం తమకు సాధ్యం కాదని ఉత్తర ప్రదేశ్, అస్సాం రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వానికి తెలియచేశాయి.

వయోజన విద్య బోధించే పాఠశాలలో చేరే మధ్య వయస్కులెందరున్నా పెద్దగుడం రేటు తక్కువగా వుండటమే యిందుకు కారణమని ఆ రాష్ట్రాలు వివరించాయి.

1990 నాటికి సార్వత్రిక ప్రాథమిక విద్య లక్ష్యాన్ని సాధించడం అన్నది ప్రధాని ప్రకటించిన కొత్త 20 అంశాల కార్యక్రమంలో ఒకటి.

ఈ విషయంలో యితర రాష్ట్రాలతో సరిసమానంగా వుండేందుకు వ్యక్తిగతంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిందని కేంద్ర విద్యాశాఖ ఉత్తరప్రదేశ్, అస్సాం, విద్యాశాఖ కార్యదర్శులను కోరింది.

పక్షులు, ఉడుతలకు 70 వేల డాలర్ల అస్తి

మోనలూలా, అక్టోబర్ 18

ఒకరిపైకొచ్చిన గణిత శాస్త్రజ్ఞుడు తన పోయేముందు 90 వేల డాలర్లు విలువగల తన ఆస్తినంతా ఉత్తరడకోటా రాష్ట్రానికి చెందిన పార్కొస్టణంలోని పక్షులు ఉడతలకు రాసి తనిపోయాడు. ఆయన పేరు క్లారెన్స్ ఓల్లింగ్ వయసు 78 సంవత్సరాలు.

ఆయన జీవిత కాలంలో నిత్యం పిక్నిక్‌లు వెళ్లి పిచుకలకు, ఉడతలకు, తిండిగింజలు వేసి మేపడం ఒక వరదాగా ఉండేది. ఆయన విల్ ద్వారా వదిలిన ఆస్తి మీద వచ్చే ఆదాయంతో ఈ పక్షులు ఉడతలకు అవసరమైన పీడర్లు, పెట్టెర్లు అవసరతం అయితే వాటిని కూడా కొనడానికి వెచ్చిస్తూ ఉండాలని దాని ట్రస్టీలు నిర్ణయించారు. క్లారెన్స్ ఓల్లింగ్ నిరుడు మరణించారు.

బాగ్యలక్ష్మి' లాటరీ తీరుతెను

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, అక్టోబరు 18 : రాష్ట్ర ప్రభుత్వ అధ్వర్యంలో కొనసాగుతున్న "భాగ్యలక్ష్మి" లాటరీలు అనుమతుతకు మారుగా నడుస్తున్నట్లు ఒక పరిశీలనలో విదితమవుతుంది. నిర్వహణా సామర్థ్యం కొరవడటంతో టిక్కెట్ల అమ్మకం బాగా తగ్గిపోతున్నట్లు తెలుస్తున్నది. దేశవ్యాప్తంగా లాటరీలలో పెద్దఎత్తున మార్పులు,నూతన పథకాలు ప్రవేశపెడుతుంటే గత కొన్ని సంవత్సరాలుగా భాగ్యలక్ష్మి లాటరీలు మామూలుగా నడుస్తున్నవి.

ప్రకటించిన బహుమతుల మొత్తాలు ప్రజలకు అందడంలో విపరీత జాప్యం కలుగుతున్నది. గత ఏప్రియల్‌లో మొదటి బహుమతిగా లక్ష రూపాయలు ప్రకటించిన లాటరీకి పాండిచ్చేరులోని ఒక వ్యక్తికి ఇంతవరకూ అందలేదని తెలుస్తున్నది.

హర్యానా వంటి చిన్న రాష్ట్రం లాటరీలు నిర్వహించి వారానికి 20 నుండి 25 లక్షల రూపాయల టిక్కెట్లు అమ్ముతుంటే ఆంధ్రప్రదేశ్ లాటరీలు రు. 11 లక్షలు మాత్రమే అమ్ముగలుగుతున్నారు. వారానికి రు. 3 లక్షల విలువ గల టిక్కెట్లు అసలు విడుదల చేయకుండానే మిగిలి పోవుతున్నట్లు తెలుస్తున్నది.

అమ్మకం ప్రోత్సహించడానికి ఏజంటు కిస్తున్న రాయితీలు, కమిషన్ గూడా చాలా తక్కువని, సకాలంలో నష్టపైన నష్టకారం అందడం లేదని ఏజంట్లు ఆరోపిస్తున్నారు. ఇతర రాష్ట్రాలు 20 నుండి 25 శాతం కమిషన్ ఇస్తుంటే భాగ్యలక్ష్మి కేవలం 15 శాతం కమీషన్ ఇస్తున్నది.

పొటీలు పడి ఏజంట్లు తక్కువ ధరకు టిక్కెట్లు అమ్మవలసి రావడంతో వస్త్రాలు గూడా ఎదురవుతున్నట్లు వారు తెలుపుతున్నారు. వంద టిక్కెట్లు రు. 85కు కొని రు. 80కే అమ్మిన సందర్భాలు సహితం ఉన్నవి.

రెండు సంవత్సరాల క్రితం ప్రకటించిన బహుమతుల దామాషాను ఇతరకూ మార్చుకోవడంతో ఆకర్షణ కోల్పోతున్నది. కొన్ని రాష్ట్రాలు మొత్తం అమ్మకంలో 65

67 లక్షల రుణం సమకూర్చారు. [illegible] లో రు. 3 కోట్లకు పైగా ఎరువు, క్రిమిసంహారకమందులకు రుణాలు సమకూర్చారు. నిరుపేదలకు 15 లక్షల మేరకు పాడిపశువులకు, రు. బండ్లు, గొర్రెలు, ఎద్దులు,

గుంటూరులో సహకార శే

హైదరాబాద్ బిజార్

రెడీస్టాక్

ECtv

* డ్యూయల్-కోన్ హై-ఫై స్పీకర్
* వీడియో ప్లేబ్యాక్ వసతి
* ఆడియో ఇన్/ఆడియో అవుట్ వసతి
* బిల్ట్-ఇన్ టైమర్
సంప్రదించండి: అధికార డీలర్లు:

SWASTIK
Commercial Corporation
R.P.Road, Secunderabad-3
Ph.Offi :75974 Res : 821058

CME/SCC/11/83

super quality
MONITOR
VOLTAGE STABILIZER
7 yrs. Warranty
అధికార డీలర్
బిజిలి హౌస్ ఆఫ్ ఎలెక్ట్రికల్స్.
నాంపల్లి స్టేషన్ రోడ్,
హైదరాబాదు. ఫోన్: 40014

కాత్రి & ఓస్వాల్ ఆభరణాలు
22 క్యారెట్ బంగారం
SURAJ BHAN & CO.
అమ్మకం మరియు కొనుగోలు
సుల్తాన్ బజార్, హైదరాబాద్. ఫోన్: 42714
తోడుండు GANESH & CO.
అబిడ్స్ రోడ్, హైదరాబాద్
ఫోన్: 32861
సుల్తాన్ బజార్
ఫోన్: 41587

LASA
LAMSA
GOLDEN JUBILEE 50 YEARS
Special Tea
NILGIRI TEA EMPORIUM
Moazamjahi Market, Hyderabad.
Estd. 1933
Chocolate Tea

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు : 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ రుధిరోద్గారినామ సం. ఆశ్వయుజ శు. త్రయోదశి: బుధవారం

1983వ సం. అక్టోబరు 19 బుధవారం శు. త్రయోదశి రా. 1.26, పూ.భా: సా. 3.51, వర్జ్యం: రా. 2.13 మొదలు 3.57 వరకు.

1983వ సం. అక్టోబరు 20 గురువారం, శు. చతుర్దశి: రా. 2.38. ఉ. భా: సా. 5.47, వర్జ్యం: లేదు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తనమనంబునకగు దా
నొరులకు నవి పేయకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్,
[మహాభారతము]

శ్రీ రుధిరోద్గారినామ సం. ఆశ్వయుజ శు. త్రయోదశి: బుధవారం

ప్రభుత్వం చొరవ అవసరం

అకాలీదళ్ అధ్యక్షుడు సాంత్ లోంగోవాల్ ప్రకారం భారత దేశంలో సిక్కుల పరిస్థితి దక్షిణ ఆఫ్రికాలో నల్లవారి పరిస్థితితో సమానంగా ఉంది. శ్రీలంకలో తమిళులు వివక్షతకి గురి అవుతున్నట్లే భారతదేశంలో సిక్కులు వివక్షతకి గురి అవుతున్నారని కూడా ఆయన అంటున్నారు. యదార్థాలన్నిటినీ కాదని పెద్ద అబద్ధం చెబితే అది నిజం కాదని నిరూపించడం చాలా కష్టం. ఈ యదార్థం చాలా మందికే తెలుసు కాని, ఇటీవలి కాలంలో పెద్ద ఎత్తున అబద్ధాలు చెప్పేవారిలో రెండవ ప్రపంచ యుద్ధకాలంలో జర్మనీలో మంత్రిగా ఉన్న కీ శే గోబెల్స్ ఎక్కువ పేరుపొందారు. ఆయనతో పోటీ పడగలిగినవారు ఎందరో ఉన్నారు. అటువంటి వారిలో సాంత్ లోంగోవాల్ ఒకరు అని ఎందరో అనుకున్నా అనుకోవచ్చు. పంజాబ్‌లోని అత్యున్నత పదవులలో 75శాతం పైగా సిక్కు మతానికి చెందినవారే ఉన్నట్లు తెలుస్తోంది ఇక దేశం మొత్తాన్ని తీసుకుంటే, దేశంలో సిక్కుల జనాభా శాతంకన్నా సేనలలో వారి ఉద్యోగాల శాతం చాలా ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తుంది. రాష్ట్రపతి, రిజర్వుబ్యాంకు గవర్నరు, విమానదళం అధిపతి సిక్కులే. పంజాబుకన్నా సంపన్నమైన రాష్ట్రం భారతదేశంలో లేదు. సిక్కులు ఎక్కడ ఉన్నా సరే సంపన్నులుగానే కొనసాగగలుగుతూ ఉంటారు. ఇవి వారి సామర్థ్యానికీ, కష్టపడగలిగే స్వభావానికి నిదర్శనాలు. ఇటువంటి వారిని శ్రీలంక తమిళులతో గాని, దక్షిణ ఆఫ్రికా నల్లవారితోగాని పోల్చటంలో అర్థంలేదు ఇక ఖలిస్తాన్, దళ్ ఖల్సా అభిమానులు తాము పాలస్తీనా విముక్తి సంస్థ వంటి వారమని చెప్పుకుంటూ దౌర్జన్యాలు చేస్తున్నారు. సిక్కు దౌర్జన్యవాదుల చేతులలో ఎందరో అన్యాయంగా మరణిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం వారూ, పంజాబ్ ప్రభుత్వం వారూ వీరి విషయంలో ఉండ తగినంత కఠినంగా ఉండటంలేదనే అనిపిస్తుంది. ఎన్నికలలో అకాలీదళ్‌వారు గెలువగలిగి ఉంటే పంజాబు ముఖ్యమంత్రి పదవిలో ఒక కాంగ్రెసు (ఇందిర) పార్టికి చెందిన వ్యక్తి ఉండగలిగేవారు కారు. పంజాబులోని సిక్కులు అందరూ అకాలీదళ్ అభిమానులు కాలేరు. ఇతర మతాలవారి శాతం నలభై ఎనిమిది దాకా ఉందని తెలుస్తుంది. ఇటువంటి పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వం వారు సిక్కు తీవ్రవాదుల నాయకులకి ఇంత జడవటం ఆశ్చర్యంగానే ఉంటుంది. ఇంతదాకా సిక్కు దౌర్జన్యవాదులు తమ దౌర్జన్యాలని పంజాబుకే అధికంగా పరిమితం చేసుకుంటూ వచ్చారు. ఇప్పుడు వారి కార్యక్రమాలు విస్తరిస్తున్నాయి దేశ రాజధానిలోనే వారి బాంబులు పేలి కొందరు తమ ప్రాణాలు కోల్పోయారు. అధికారులు అన్నిరకాల జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పబడుతోంది వీటిని తీసుకోవలసిందే కాని, కేంద్ర ప్రభుత్వంవారు చొరవ తీసుకుని దౌర్జన్యవాదుల నాయకులమీద దర్యాప్తు తీసుకోవటం అవసరం. అన్ని మతాలవారూ శాంతియుతంగా కలిసి జీవించాలని బోధించిన గురునానక్ స్థాపించిన మతానికి చెందిన వారమని చెప్పుకునేవారు కొందరు, సిక్కుల ఆలయాలని తమ స్థావరాలుగా వాడుకోవటం చాలా విషాదకరం. ప్రధాన మంత్రి శనివారంనాడు జరిపిన ఒక వార్తాపత్రికల విలేఖరుల సమావేశంలో ప్రతిపక్షాలు దౌర్జన్యాన్ని ప్రోత్సహిస్తున్నాయని అన్నారు. ఆమె ప్రతిపక్షాలని గురించి మాట్లాడినప్పుడు మరి కొంత వివరించి ఉంటే బాగా ఉండేది. రాజకీయవాదులలో కొందరు దౌర్జన్యాలని తమ ప్రయోజనాలకోసం దుర్వినియోగం చేసుకోవటంలో వింతలేదు. కాని, పంజాబులో చొరవ తీసుకుని గట్టి చర్యలు తీసుకోవలసినవారు అధికారంలో ఉన్నవారే అని కూడా అనక తప్పటంలేదు

అశ్వారావుపేటవద్ద రోడ్ల దుస్థితి

అశ్వారావుపేట, అక్టోబరు 18: అశ్వారావుపేట నుండి, తాలూకాలోనరహదారులు అధిక వర్షాలకు చెరువులవడంతో నాహనాలు రాక పోకలకు ఇబ్బందిగా వుంది. ఖమ్మం జిల్లా కేంద్రానికి వెళ్లే జాతీయ రహదారి సత్తుపల్లి వద్దగల పాలంచి. ఈరహదారి మీదగలంటలు గోతులమయం. కొద్ది పాటి వర్షం కురిసినా ఇది చిన్న పాటి చెరువుల్లా తయారవుతాయి. దీనికి తోడు ఇక్కడ రోడ్డు లగినంతఎత్తులేదు దీనికి ఇరువైపుల నీటి సారుదలకు కాలువలు లేవు. వర్షాలు పడ్డ నీరంతా రోడ్డు మీదనే చేరుతుంది. రోడ్డు భవనాల శాఖాధికారులు: ఇప్పటికైనా వాతావరోడ్డుకు లగిన మరమ్మత్తులు చేయాలని ప్రజలు కోరుతున్నారు. రోడ్డు అధ్వాన్నస్థితిలో వుండటంలో రవాణా సౌకర్యాలు. అరుదైన పోయాయి. రహదారులను సక్రమంగా లేక అనేక గ్రామాలకు బస్సులు నేయలేక పోతున్నామని రోడ్డు రవాణాసంస్థ అధికారులు అంటున్నారు. ఇప్పటికైనా గ్రామీణ రహదారుల నిర్వాటుచేసి రవాణా సౌకర్యాలు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. (ఇ)

పంజాబ్‌లో హింసాకాండ అదుపు తప్పుతున్నదా?

పంజాబ్‌లో ఉన్నది మనలో మనం అంటే, హిందువులకువారు మైనారిటీ వారైతే— వైనారిటీ ప్రజలదే సమస్య. ఈ వాదం చెలరేగటానికి ఉద్దేశ్యం పంజాబ్‌లో సిఖ్కులకు మెజారిటీలున్నప్పటి వారి పరిపాలనలో వారి పరిపాలనలో వారి పరిపాలనలో

గ్రంథసమీక్ష

సువర్ణసుందర మలేషియా

(రచన—అధ్యయనరచయిత, సాహిత్య విమర్శకుడు డాక్టరు శ్రీపురపాటి వెంకటేశ్వరరావు. వెల:—లేదు. ప్రతులకు: కవిరాజ సాహిత్య విహారము, గుడివాడ.)

84 పుటలున్న యీ పుస్తకాన్ని ఈ రచయిత ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ ఆళ్వార్ సాంబశివరావు గారిచే వారి సతీసమేతుడై అంకితమిచ్చారు. రెండవ ప్రపంచ తెలుగు మహాసభలలో పాల్గొని వచ్చిన యీ డాక్టరు గారు ఆదేశంలో తాము చూచిన మంచినే యీ పుస్తకంలో వ్రాశారు. మలేషియాకు మహాభాష్యం వ్రాసిన చరిత్ర వున్నది. నిజమే. దాన్ని స్మరించుకునిత్యప్రేరితుడితే సరిపోయింది. "అచ్చట రెండవ ప్రపంచ తెలుగుమహాసభల ప్రతినిధులకు స్వాగతం" అని ఒక బోర్డు కట్టబడి వున్నది. కాని మాకు స్వాగతం చెప్పిన వాడు ఎవ్వడును లేడు (7వ పుట) ఆటుపంటి సభలో సంబర్భంలో అలాంటి బోర్డులు కూడలేవు అంత మాత్రాన ఎవరో ఒకరు అక్కడ వుండి స్వాగతం చెప్పాలని లేదు డాక్టరు గారు ఆశించిన అతిథి సత్కారాలు ఆదేశం చేయగానే వారికి లభించకపోవడంలో ఆశ్చర్యంలేదు అతిథ్యాతి పుటలలో డాక్టరు గారు తమకు జరిగిన సన్మానాలు, పాల్గొన్న విందులు, చూచిన ప్రదేశాలను వర్ణించారు అది వారి ప్రతి స్పందన వ్యక్తిగతంగదా.

శాంతి పరిరక్షణ

(రచన—పి. వెంకటేశ్వర్ నాయుడు. వెల: రు. 6—00. ప్రచురణ విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, సంద్రం బిల్డింగ్స్, విజయవాడ—520004.)

శాంతి పరిరక్షణ అనే అంశం చాలా విస్తృతమైనది. క్లిష్టమయినది కూడా. శాంతి అని ఎలాంటి స్థితిని అనవచ్చు. ఇలాంటి మనసులు చాలా వున్నాయి. మానవులు, వారి కార్యకలాపాలు అంతకాలం ఇలాంటి మనసులు ఉత్పన్నమవుతూనే వుంటాయి. 108 పుటలు 7 అధ్యాయాలలో విశదం చేయగలిగినంతటి చిన్న మనసుకాదు శాంతి పరిరక్షణ. ఫ్రాయిడ్, రుసోలు, మార్క్సు ప్రభృతులు ప్రతిపాదించిన 'విశ్వజనదృష్టి' మేధావులకు అలవడిన తిర్యక్ప్రవృత్తి మనుష్యుడు బాలాదిత్యదిగా చిత్రించబడినా లేదా వర్ణించి చేయుడమో రాజకీయ [illegible] అవసరాలగం పరిశీలించటం కరువయింది. శాంతి పరిరక్షకులం అని అనేవారికి సంయుక్తరాష్ట్రాలుగానీ, సోవియట్ యూనియన్ గానీ లేదా మంగోలియా దేశం గానీ తమకు తాము వాటించుకొనే హక్కు ఎక్కడి నుంచి వచ్చింది. అణు బాంబులను ఒక చెంప తయారు చేస్తూ మంగోలియా 'శాంతిశాంతి' అనిజపించి ప్రయోజనం ఏమిటో! ఆత్మరక్షణపేట ఏదేనికి ఆదేశం మారణాయుధాలను లోకానికి తెలిపేట్టూ తెలియకుండానూ తయారు చేస్తూ ఇతర రాజ్యాల అంతరంగిక వ్యవహారాలలో కలిపించుకొనే స్థితి కొనసాగినంత కాలం ప్రపంచ శాంతి సాధ్యం కాదు అని ఈ పుస్తకం శ్రద్ధగా చదివేవారికి అర్థమవుతుంది.

ఉభయ రామేశ్వర క్షేత్రము

రచన పూరి వేంకటసుబ్బయ్యశాస్త్రి, వెల: లేదు. శ్రీ రామలింగేశ్వర, వేణుగోపాల స్వామి వారల తరపున వంశపారంపర్య ధర్మకర్త పూరి వేంకట సుబ్బయ్యశాస్త్రి, చిలమకూరు, తెనాలితాలూకా.)

ఆంధ్రదేశంలో పుణ్యక్షేత్రాలకు కొదువ లేదు. నాటలో చిన్నవీ ఉన్నాయి. పెద్దవీ వున్నాయి. ఈ క్షేత్రాలలో దేవాలయాలకు తమ భూములను సమర్పించారు. కొందరు ధర్మకర్తలు దేవాలయాలను, మఠ దత్తిగా యోగవరచారు. దానాలు జరిగాయి. కొన్ని దేవాలయాల దేవాదాయ ధర్మాదాయ శాఖ అధినవరయ్యాయి. మరికొన్ని వంశపారంపర్య ధర్మకర్తల యాజమాన్యంలో వున్నాయి. అలాంటి వాటిలో తెనాలి తాలూకా చిలమకూరు గ్రామంలోని ఉభయ రామేశ్వర క్షేత్రం ఒకటి. ఆ క్షేత్రానికి ఆ పేరు ఎలా వచ్చిందో యీ చిన్న పుస్తకం పరిచయం చేస్తుంది. కృష్ణానది ఉభయ తీరాలలో యీ క్షేత్రం వున్నది. ఇది అతి ప్రాచీన పుణ్యభూమి. స్కాంద పురాణములో సహ్యాద్రి ఖండంలో కృష్ణాదేవి మహాత్మ్యము. పంచారామ క్షేత్రమును గూర్చిన ప్రస్తావన వున్నది.

—వి. ఎస్. అవధాని

ఊపిరి ఊసులు

(ఎ. బసవ లింగప్ప, వెల: రు.6.00 లు, ప్రతులకు: (1) దేశీ బుక్‌హౌస్, నారాయణగూడ, హైదరాబాద్27, (2) ఎ. పార్వతి, హౌ.నెం. 2—1—254, వద్దికుంట, హైదరాబాద్—44.)

"ఆవేదన అనుభవం, ఆలోచన అయుధంగా, అప్పుడప్పుడు మనిషికి మూగ బాధను నాకుతెలిపిన మాటల్లో పూపిరి పూసులు అందిస్తున్నాను. ఇందులో వ్యక్తం చేసిన నాటి కంటె వ్యక్తం చెయ్యనివే ఎక్కువ. కవితలను ఆదరిస్తారనే ఆశ" అని బసవ లింగప్ప గారు యథార్థాన్ని నిజాయితీగా చెప్పుకొన్నారు. కావ్యాలకు ముందు మాటలు రాసేవాళ్ళు మొహమాటాన్ని వీడి సత్యాన్ని రాస్తే కవితా ప్రాంగణంలోకి అనితోత్సాహంతో అడుగు పెడుతున్న వాళ్ళకి మార్గ దర్శకత్వంగా ఉంటుంది.

"బసవలింగప్ప ప్రయోగాలు చిదుపుతుంటే ఈ మధ్య చేసిన తిరిగిన కవుల రచనలు గుర్తుకు వస్తాయి" అనే ఎర్లోరా గారి మాట అతిశయోక్తి. బసవలింగప్ప గారు కవితా రచనలో ప్రాథమిక దశలో ఉన్నారని ఈ కవితా సంకలనం చెబుతోంది. "కవిత్వం—విప్లవం వంటి రాజకీయ వాదాలు వివాదాస్పదాలు వినిపించవు" అని ఎర్లోరా గారే చెబుతున్నారు. వొకటి కేవలో అన్నట్లుగా అసలు కవిత్వ పదార్థమే ఉంటే రాజకీయమైనా రంకు పురాణమైనా అది కవిత్వమే.

తన మాటలు ఆర్భాటంకాని బాసలు కావని, నిన్నటి ఆలోచన అప్పుడప్పుడు చిగిసిన మూసలు కావని, అలజడుల ఆకాశంలోంచి నూటిగా దిగిన రేచులని సమాజపు అశాంతిలో, సామాన్యుని అంతరాలేని ఆవేదనలో ఒనమాలు దిద్దుకున్న నవిన ఒంకారా వరుసవలని బసవలింగప్ప గారు చెప్పారు. సమాజం మారాలని కోరుతున్నారు. వచనత్వాన్ని పరిహరించి కవిత్వాన్ని భవిష్యత్తులో రాయాలని మనమన్నారిగా కాంక్షిస్తున్నాను.

చిరుమల్లెలు

(ఈదుపల్లి వెంకటేశ్వరరావు, వెల: రు. 2—50పై. ప్రతులకు: జగదీష్ బుక్‌స్టాల్, కొత్త బస్‌స్టాండ్, ఏలూరు.)

ఈ పాటలు పిల్లలు పాడుకునేందుకు బాగా ఉంటాయి. పిల్లలకు, వారిభావాలకు ఉద్దేశించి రాసిన ఈ పాటలు వాటిలో, బాణీలో వారిస్థాయిలో వేడుండటం గమనార్హమైన విషయం. ఈ సంకలనానికి సంపాదకోగారు, కొండముది శ్రీరామచంద్ర మూర్తి గారు అభిప్రాయాలు రాయటం వున్నదానికి వన్నె తెచ్చింది. వారి పాటల శైలికి ఉదాహరణ:—

చిన్నారి పాపాయి
చిట్టి పాపాయి
నీ పవ్వులో వేయ
మల్లెలున్నాయి —(మురిపాల పాపాయి.)

చిన్న చిన్న పిల్లలం
పప్పజాజి పువ్వులం
భరత మాత పెదవులపై
నారనే చిరునవ్వులం
(పప్పజాజి పువ్వులు)

ఈ సంకలనంలో మిగిలిన పాటలన్నీ ఇలాగే బాలలకు అనుకూలంగా, బోధకంగా ఉంటాయి.

ప్రేమోపహారము

(వేమరాజు వరశింహారావు, వెల: రు. 5—00లు. ప్రతులకు: సవ్యనాటక సమితి, వై. యం. సి. ఏ, హైదరాబాదు—500029.)

ఇది కవిత్వమనుకొని సంకలనంగా అచ్చు వేశారు వరసింహారావుగారు. విషయం మాట అటుంచి దీంట్లో ఎక్కడా కవితాస్పృహ కనబడదు. "మన బాలల మన గ్రామాభివృద్ధి మన బాధ్యత కాదా? మన చిన్నారులు పురోగమనం మన కర్తవ్యం కాదా? అని చెప్పటానికి 'మనుష్యుడా యాక నీతో బాటు ఎవరూ ఏవీ రాదని తెలుసు. ఉన్నంతకాలం యీవగుబాటు ఎందుకు వరుడా—నీకు అగులు" ఇట్లా రాయడానికి కవిత్వం పేరుమీద కళంకంచెయ్యటానికి పూనుకోనవసరం లేదేమో! చివరలో టాగూర్ గార్డెన్‌లో లవర్స్ గెస్టుకి రెండు వచనానువాదాలున్నాయి.

తెలంగాణాపల్లె జనపదాలు

(వప్పిలేటి రవీంద్రబాబు, వెల: రు. 3—00లు, ప్రతులకు: పార్క్ బుక్ హౌస్, మార్యాపేట, (నల్లగొండజిల్లా).

జానపదుల బాణీలో శృంగార పాటవిని. ఈ పాటల కర్త ఇంకా విద్యార్థిగా ఉంటూ ఈ దశలోనే రచనలపై ఉత్సాహాన్ని చూపి ఈ శృంగారపు పాటలు రాయడం, అందులోనూ ఒక మోస్తరుగా పరవాలేదు అనిపించేటట్టు రాయటం మరీ దమం. ఇటువి పాటల రచనకు ఒక ఉదాహరణ.

పిటీ సీర గట్టుకొని సిల్కు రైక తొడుక్కొని
మరమర మాడుకుంటూ మూపులోని మూపుగల్లి
మూడ సోకుగ మన్నావే తెలుగోళ్ల సిన్నదానా!
దారెంట పోయేవేళ— జబ్బార మనుపు జూసై
నీ పైటి జారిపోయి—గాలిలోన పూగుతుంటె.
నాకళ్లు తిరిగిపోయె—తెలుగోళ్ల సిన్నదానా!

—టి. ఎల్. కాంతారావు.

పంజరాలు తయారుచేసే వారికి బ్యాంకు సహాయం

హౌరా జిల్లాలో అన్‌వాన్ గ్రామం తరతరాలుగా పంజరాలు తయారు చేసేవారికి నిలయంగా ఉంది. అక్కడి ప్రజలు చిన్నతనం నుంచి పంజరాలను తయారుచేసి, సంపాదించి వారి జీవనం సాగిస్తున్నారు.

వారికి కావలసిన వస్తువులయిన వెదురు, పేము, దారం, వార్నీషు అవసరమైనంత లభిస్తే వారి పనికి ఎటువంటి ఆటంకం కలుగదు. అప్పుడువారికి మిగిలే లాభంకొద్దిగా పెరుగుతుంది. ఇతర వృత్తుల వారి వలెనే వీరికికూడా అవసరమైన మూలధనం తక్కువగా వుండడం ఇందుకు ప్రతిబంధకంగా వున్నది.

వారు తమ స్థితిగతులను అన్‌సాన్‌లోని స్టేట్ బ్యాంకు వారి దృష్టికి తీసుకొనిరాగా 51 మందికి సహాయం అందజేయాలని నిశ్చయించింది. —వారు పంజరాలు చేస్తున్న దృశ్యం.

గుంటూరు జిల్లా సహకార బ్యాంక్ ప్రగతి

(గుంటూరు ప్రతినిధి)

గుంటూరు, అక్టోబరు 18: — వ్యవసాయం, వాణిజ్యంలోనేగాక సహకార రంగంలో సహితం గుంటూరు జిల్లా ముందున్నది. కేవలం 41మంది సభ్యులతో 1940లో స్థాపించబడి నేడు రాష్ట్రంలోకెల్లా అగ్రగామిగా గుంటూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు రూపొందింది. గత రెండు సంవత్సరాలలో రైతాంగానికి సమకూర్చిన రుణాలు రెట్టింపు అయ్యాయి.

రుణాలు ఇవ్వడం, వసూలు చేయడంలోనేగాక రిజర్వ్‌బ్యాంకు దుండి నడుపాయాలు పొందడంలోసహితం రాష్ట్రంలోని అన్ని బ్యాంకులను మించిపోయింది. రిజర్వ్ బ్యాంక్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకులకు రు 10 కోట్లు మించి కేటాయింపులు ఇవ్వలేదు. కాని ఈ బ్యాంకుకు రు 13 కోట్లు ఈ సంవత్సరం ఇరిడ్‌కు కేటాయించింది.

రెండు సంవత్సరాల కిందట బ్యాంకు పాలకవర్గం అధ్యక్షునిగా పదవి స్వీకరించిన శ్రీ నూతలపాటి హనుమంతరావు నిర్విరామ పత్రికా సమావేశంలో యీ వివరాలను విపులీకరించారు. 1981లో జిల్లాలో బ్యాంక్‌కు కేవలం 14 బ్రాంచీలు మాత్రమే ఉన్నవి. వాటి సంఖ్య నేటికి19కి పెరిగింది. తుళ్ళూరు, భాజాపాలెం, ఈపూరులలో మరో 3 బ్రాంచీలు అనతి కాలంలో ప్రారంభిస్తున్నారు.

బ్యాంకు రిజర్వు నిధులు గత రెండు సంవత్సరాలలో రు 23 లక్షల నుండి రు 33 లక్షలకు పెరిగాయి. డిపాజిట్ల సేకరణ రు.5కోట్లనుండి రు6కోట్లకు పెరిగింది. తెనాలిలోని ప్రధాన కార్యాలయంలో లాకర్ల సౌకర్యం కల్పించారు. బ్యాంకు వ్యాపార ధనం గత రెండు సంవత్సరాలలో రు 11 కోట్ల నుండి రు. 13 కోట్లకు పెరిగింది.

రు 8 కోట్ల నుండి రు 16 కోట్ల వరకూ పెరిగింది. అందులో సన్నకారు రైతులకు రు 12 కోట్లు, బలహీన వర్గాలకు రు 2 కోట్లు, షెడ్యూలుకులాలకు, తెగలకు చెందిన 3618 మందికి రు 67 లక్షల రుణం సమకూర్చారు. అందులో రు 3 కోట్లకు పైగా పరుపులు, క్రిమిసంహారకమందులకు రుణాలు సమకూర్చారు. నిరుపేదలకు రు 15 లక్షల మేరకు పాడిపశువులకు, పెరు బండ్లు, గొర్రెలు, ఎద్దులు, దున్నలు, కుట్టుమిషన్లు, రిక్షాలు, కొనుగోలు చేసుకొనడానికి రుణాలుగా సమకూర్చారు. జిల్లాలోని 10 సహకార సంఘాల ద్వారా రు 7 లక్షలకు పైగా పరపతి సౌకర్యం సమకూర్చారు. ప్రకృతి పై పరీత్యాల ద్వారా ఎదురయ్యే నష్టాలను అధిగమించాలని జిల్లాలోని 677 మంది సన్నకారు రైతులకు "పంటల భీమా" పథకంలో రు 10 లక్షలకు పైగా వివిధ పంటలకు భీమా చేయించారు.

లింగంగుంట ప్రత్యేకత

లింగంగుంట వ్యవసాయ సహకార సంఘానికి రు 75 లక్షల మేరకు ఖరీఫ్ రుణాలను ఇచ్చారు. గత 3 సంవత్సరాలుగా అన్ని అప్పులను చెల్లించుచూ జిల్లాలో అగ్రగామి సంఘంగా పని చేయుడమే కారణం. జిల్లాలో మొత్తం 372 వ్యవసాయ సహకార పరపతి సంఘాలున్నవి.

వ్యవసాయ పరపతి సంఘాలకు రాష్ట్ర సౌకర్యాల సంస్థ సరఫరా చేస్తున్న నిత్యావసర వస్తువులకు జిల్లా బ్యాంకు రుణ సౌకర్యం కూడా కలుగ జేస్తున్నది. రైతాంగంతో పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో పని చేస్తున్న ఉద్యోగుల సహకార సంఘాలకు గూడా రుణ సౌకర్యం కల్పిస్తున్నారు. [redacted]

జిల్లాలో ప్రాముఖ్యం వహించిన చేనేత పరిశ్రమకు గూడా తగు ఆర్థిక సహాయం కల్పిస్తున్నారు. చేనేత సహకార సంఘముల ద్వారా ఈ సంవత్సరం రు 120 లక్షల మేరకు రుణ సౌకర్యం కల్పించారు.

మంజూరు కాబడిన వ్యవసాయ రుణాల కొరకై బ్యాంకుచుట్టూ రైతులు తిరగవలసిన అవసరం లేకుండానే గ్రామాలలోని రైతులకు నేరుగా రుణాల మొత్తాలను ఇచ్చే పద్ధతిని గత సంవత్సరం ప్రయోగాత్మకంగా కొన్ని గ్రామాలలో ప్రారంభించారు. ఈ పద్ధతిని జిల్లా అంతటా విస్తరింపడానికి ప్రయత్నిస్తున్నారు.

గత సంవత్సరం ఈబ్యాంకు 68.2 శాతం రుణాలను తిరిగి వసూలు చేయగా ఈ సంవత్సరం 80 శాతం వసూలు చేయాలని ప్రయత్నిస్తున్నారు.

2 సంవత్సరాల క్రితం రు 13లక్షలు మాత్రమే లాభాలు ఆర్జించగా గత సంవత్సరం రు. 15లక్షలకు పెరిగింది. ఈ సంవత్సరం రు. 20 లక్షలు ఆర్జించగలదని భావిస్తున్నారు. రుణాల వసూలీ కూడా రు. 16 కోట్ల నుండి 23 కోట్లకు రాబోవు సంవత్సరం విస్తరింపాలని ప్రయత్నిస్తున్నారు.

గుంటూరులో సహకార కేంద్ర బ్యాంకి కార్యాలయం.

'భాగ్యలక్ష్మి' లాటరీ తీరుతెన్నులు నిర్వహణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, అక్టోబరు 18 : రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనసాగుతున్న "భాగ్యలక్ష్మి" లాటరీలు అనుమతికు మారుగా నిలుస్తున్నట్లు ఒక పరిశీలనలో విదితమవుతున్నది. నిర్వహణా సామర్థ్యం కొరవడటంతో టిక్కెట్ల అమ్మకం బాగా తగ్గిపోతున్నట్లు తెలుస్తున్నది. దేశవ్యాప్తంగా లాటరీలలో పెద్దఎత్తున మార్పులు,సూక్ష్మ వ్యాపార ట్రిక్కులు అవలంభిస్తుంటే గత రెండు సంవత్సరాలుగా భాగ్యలక్ష్మి లాటరీలు ఒకే మూసలా నడుస్తున్నవి.

ప్రకటించిన బహుమతుల మొత్తాలు విజేతలకు అందడంలో విపరీత జాప్యం కనిపిస్తున్నది. గత ఏప్రియల్‌లో మొదటి బహుమతిగా లక్ష రూపాయలు ప్రకటించి వప్పటికీ పూర్తూరులోని ఒక వ్యక్తికి ఇంత వరకూ అందలేదని తెలుస్తున్నది.

భార్యానా వంటి చిన్న రాష్ట్ర లాటరీలు సహితం వారానికి 20 నుండి 25 లక్షల రూపాయల టిక్కెట్లు అమ్మితుంటే భాగ్యలక్ష్మి టికెట్లు రు. 11 లక్షలు మాత్రమే అమ్ముడుగుతున్నారు. వారానికి రు. 3 లక్షల విలువ గల టిక్కెట్లు అసలు విడుదల చేయకుండానే మిగిలి పోతున్నట్లు తెలుస్తున్నది.

అమ్మకం ప్రోత్సహించడానికి ఏజంటు కిస్తున్న రాయితీలు, కమీషన్ గూడా చాలా తక్కువనని, సకాలంలో సవ్యమైన సహకారం అందడం లేదని ఏజంట్లు ఆరోపిస్తున్నారు. ఇతర రాష్ట్రాలు 20 నుండి 25 శాతం కమీషన్ ఇస్తుంటే భాగ్యలక్ష్మి కేవలం 15 శాతం కమీషన్ ఇస్తున్నది.

పోటీలు పడి ఏజంట్లు తక్కువ ధరకు టిక్కెట్లు అమ్మవలసి రావడంతో నష్టాలు గూడా ఎదురవుతున్నట్లు వారు చెబుతున్నారు. వంద టిక్కెట్లు రు. 85కు కొనారు. 80కే అమ్మిన సందర్భాలు సహితం ఉన్నవి.

రెండు సంవత్సరాల క్రితం ప్రకటించిన బహుమతుల దామాషాను ఇతరవరకూ మార్చకపోవడంతో ఆకర్షణ కోల్పోతున్నది. కొన్ని రాష్ట్రాలు మొత్తం అమ్మకంలో 65 శాతం వరకు బహుమతులను ప్రకటిస్తుంటే మన రాష్ట్రం 40 శాతం మాత్రమే ప్రకటిస్తున్నది. పోటీలు పడి కోట్ల రూపాయలను మెరుపటి బహుమతులు మించిపోతుంటే భాగ్యలక్ష్మి లాటరీలో అత్యధిక బహుమతి లక్ష రూపాయలు మాత్రమే. కొన్ని లాటరీలు, దివపరి డ్రాలలో ఇంత కన్నా పెద్ద బహుమతులను ఇస్తున్నవి.

ఇదే పరిస్థితి కొనసాగితే భాగ్యలక్ష్మి మూసి వేసే పరిస్థితి, లేదా విపరీత నష్టాలలో పడే పరిస్థితి మీమధ్యలోనే ఎదురు కాగలదని పరిశీలకులు భావిస్తున్నారు. భాగ్యలక్ష్మి టిక్కెట్లను పంపిణీ చేస్తున్న ఎన్. టి. సి సహితం వరయిన నిర్వహణా సామర్థ్యాన్ని చూపలేక పోతున్నది.

రాష్ట్ర ప్రభుత్వం భాగ్యలక్ష్మి లాటరీ నడుస్తున్న పద్ధతిని, లోపాలని ఇతర లాటరీలను సమగ్రంగా పరిశీలించి, భాగ్యలక్ష్మి లాటరీలను సమర్థవంతంగా, ఆకర్షణీయంగా లాభదాయకంగా మలచవలసి ఉన్నది.

అంగన్‌వాడి అధ్యాపికల అవస్థలు

గిరిజన ప్రాంతాల్లోని పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పేందుకు తలపెట్టిన అంగన్‌వాడి పాఠశాలలు తగిన సమన్వయం ఇతర సమస్యలు కారణంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ఈ పాఠశాలల్లో పనిచేసే మహిళా అధ్యాపకుల పరిస్థితి మరీ అధ్వాన్నంగా వుంది. ఆర్థికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న గిరిజనుల పిల్లలకు వారి వాడలలోనే పాఠశాలలు స్థాపించి ఉచిత విద్యతోపాటు పరిశుభ్రత తదితర విషయాలను కూడా బోధించేందుకు ఈ పాఠశాలలు ఏర్పడ్డాయి

జిల్లాలో గిరిజనుల కేంద్రీకరణ అధికంగా వున్న అశ్వారావుపేట, భద్రాచలంలలో ప్రయోగాత్మకంగా ఏర్పాటైన ఈ పాఠశాలల సంఖ్య అధికంగానే వుంది. ఈ పాఠశాలలు ఉదయం 8.30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకూ పనిచేస్తాయి. సాధారణంగా వీటిలో ఒకేఒక మహిళా అధ్యాపకురాలు వుంటుంది. పేర్కొన్న పనివేళల్లో ఈమె పిల్లలకు విద్యా బోధన, ఆటలు, వీధి కథలు, పరిశుభ్రత, క్రమశిక్షణ మొదలైన విషయాలను గురించి తెలియజేస్తుంది. రెండున్నర నుండి మూడున్నర సంవత్సరాల నడుమ వయస్సుగల పిల్లలు ఆరేళ్ళ వయస్సు వరకూ ఈ పాఠశాలకు హాజరుకావచ్చు.

విద్యార్థులకు కావలసినవలకలు, బలపాలు ఉచితంగా ప్రభుత్వమే సరఫరా చేస్తుంది. పిష్టిపాహారం కూడా అందజేస్తున్నారు. అప్పుడప్పుడూ బలవర్థకమైన మాత్రలు కూడా ఆ అధ్యాపికయే పంచిపెట్టాలి. సాధారణంగా కనీస విద్యార్హత కలిగి ఆర్థికంగా వెనుకబడిన మహిళలనే అధ్యాపికలుగా నియమిస్తారు. పాఠశాలకు గ్రామపెద్దలే భవనాన్ని సమకూర్చటం జరుగుతుంది. దీంతో వారు తమ ప్రాబల్యం కోసం పాకులాడటం మామూలే. పైగా ఈ పాఠశాలలు మారుమూల గ్రామాల్లో వుండటంతో కనీస సౌకర్యాలకు కూడా దూరంగా వుంటాయి.

ఈ పాఠశాలల్లో పనిచేస్తున్న అధ్యాపికలకు నెలకు రూ. 175 లు. రూ. 125 లు చొప్పున విద్యార్థులను బట్టి ఇస్తారు. వీరికి మరే ఇతర అలవెన్సులు కూడా లేవు. వీరంతా గ్రామపేనిక శిక్షణా కేంద్రాలలో శిక్షణ పొందాలి.

అంగన్‌వాడీ అధ్యాపికులలో కొందరికి వయోజన విద్యా కార్యక్రమం కూడా తోడించారు. విద్యుత్ సరఫరా లేని గ్రామాల్లో వయోజన విద్యా కేంద్రాల నిర్వహణ రాత్రి సమయాల్లో ఇబ్బందికరంగా వుంటోంది.

గిరిజన పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పించడం నేటి సమాజంలో తప్పనిసరి అయినా ఆ బాధ్యతలు నిర్వర్తించే వారికి మాత్రం ఒక నిర్దుష్ట పైన వద్దతిలో జీతం, ప్రమోషన్, ఇతర కనీస సౌకర్యాలు లేవు.

వీరు దాదాపు16 రిజిస్టర్ల లోనమోదు చేయవలసి వుంది. ఒక్కొక్కసారి గ్రామాలలో జనన మరణాలు కూడా వీరే నమోదు చేయవలసివుంది.

—ప్రత్తి మధుసూధన్‌రావు

అంతరించిపోతున్న అడవులు

ఆలూరు, అక్టోబరు 18: అడవుల పెంపకానికి రాష్ట్రప్రభుత్వం ఎన్నెన్నో పథకాలు ప్రవేశ పెట్టినా అవి నిష్ప్రయోజనంగా తయారై అడవులే ఆరుబయట స్థలాలుగా మారుతున్నాయి. ఆలూరు తాలూకాలోని అరికెర,అరడికుడ్డ వెరణికితండా సుళువాయి వోపసేట సమ్మతగేరి వంటి గ్రామాలు దాదాపు కొండల మధ్య ఉంటున్నవి. గతంలో ఇందిరా కాంగ్రెసు ప్రభుత్వంవారు దేవరగట్టు పరిధిలోగల వెరణికి గ్రామంలోని కొండపొరంబోకును, వ్యవసాయస్థలాలుగా మార్చి పట్టాలు పంపిణీ కూడా చేశారు. దేవరగట్టు, వెరణికి ప్రాంతాలలో ఎన్నో వందల ఎకరాలు విస్తీర్ణంగల భూమిని వ్యవసాయ నిమిత్తం బలహీన వర్గాలకుపంచిఇచ్చారు.అయితేఏ ఒక్క రైతూ వెళ్లి ఒక్క రోజైనా వ్యవసాయం చేయనే లేదు. రైతుల సంక్షేమం గురించి గత ప్రస్తుత ప్రభుత్వాలు పథకాలు రూపొందించినా రైతులు వాటిని సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు. కొండలలోవున్న వృక్షసంపద రోజురోజుకు తరగడంతో వరాలు రాక పోవడం కూడా వీరు వ్యవసాయం పట్ల మొగ్గు చూపక పోవడానికి కారణం.

కుమారుడు వది నిర్మ క్రితం వెరణికి, దేవరగట్టు,సుళువాయి తదితర కొండలలో ఎంతో పెద్ద వృక్షాలు ఉండేవి. కాని,ఆటవీ శాఖవారు తగిన శ్రద్ధ తీసుకోనక పోవడం వల్ల మిగాతీలు, కూలీలు కట్టెలు కొట్టడంతో వృక్ష సంపద తరిగి కొండలు మాత్రం మిగిలాయి.

ప్రస్తుత వర్షాకాలంలో అక్కడి రైతులకు యూరాలిస్టన్, చింత, మామిడి వంటి మొక్కలు సమితి వారు అమితంగా పంపిణీ చేసి బీడుభూములను దత్తత తీసుకొని, వాటిలో అడవులు పెంచితే రైతులకుఎంతో మేలు చేసినవారవుతారు. ఏవిధంగా విత్తినా మొలకెత్తని బీడు భూములో యూరాలిస్టన్ వంటి లాభపాటి మొక్కలను రైతులను వేయవచ్చని రైతులకు వివరించి, తగు శిక్షణ ఇవ్వాల్సి వుంది. నిరాశ చెందే రైతులకు విరివిగా మొక్కలను బట్వాడా చెయాలి. కొండ ప్రాంతాలను తిరిగి సస్యశ్యామలం చేయడానికి తీవ్రంగా కృషి చేయాల్సి ఉంటుంది. తగు శ్రద్ధవహిస్తే కొన్ని సంవత్సరాలకెల్లా వృక్షసంపదలో అడవులు కళకళలాడగలవు. దీనికి ప్రజల సహకారం కూడా ఎంతైనా కావాలి. రెండేళ్ల క్రితం ఆలూరు నుండి ఆదోని వెళ్లే జాతీయ రహదారిప్రక్కన సమితి వారు అనేక వేల మొక్కలను యువకుల చేత నాటించారు. మొదట్లో ఎంతో ఉత్సాహంగా యువకులు పని చేసినా తరువాత నాటి గురించి పట్టించుకున్నవారు లేక నాటున్నిటినీ సరికి చేయడం జరిగింది. అభివృద్ధికార్యక్రమాలను యువకుల ద్వారా ప్రజలకు తెలిపితే ప్రజలలో కూడా వాటి పట్ల ఆసక్తి కలుగుతుంది.అందువల్ల ప్రస్తుత తరుణంలో మొక్కల నాటే పథకాన్ని యువకుల చేత అమలు చేయించి, వాటి పెరుగుదల, రక్షణ బాధ్యత వారికే అప్పగించి వారి జీవనోపాధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చెయవలసిన అవసరం ఎంతైనా వుంది. (క)

అది ఏమిటి ? జాతీయ జండాయేనా ?

కదిరి, అక్టోబరు 18: కదిరిలో ఉన్న అన్ని కార్యాలయములకు మిన్న మాపురపాలక సంఘపు భవనము. 1981 సంవత్సరములో కొన్ని లక్షలు వెచ్చించి, అధునిక పద్ధతులతో నిర్మించిన అన్ని వసతులు గల భవనము పురపాలక సంఘపు భవనము.

ఈ పురపాలక సంఘమును ఎందరో మంత్రులు, మాజీ మంత్రులు దర్శించుచున్నారు. కాని వారికి భవనము పైన పగరవేసిన మన జాతీయ పతాకము చూచుటకు కైమము లేదనుకొంటి, లేదా నిర్లక్ష్యభావము అనుకొంటి. మన జాతీయ పతాకపు రంగులు, వాటి విలువలు కాస్త మనము మువ్వటించుకొందాము. జాతీయ పతాకములో మూడు రంగులు కలవు. ఆరంగులకు కొంత అర్థం ఉంది. 24 గీతలు (ఆకులు) గల చక్రం. అదే అశోక ధర్మచక్రము. నీతి, న్యాయము, ధర్మము, అ. వ. తప్పకుండా పాటించడానికి సర్వమత సౌభ్రాత్రత్వానికి చిహ్నం.

కాని కదిరి పురపాలక సంఘపు వారి భవనముపై వ్రేలాడ దీసిన మన జాతీయ పతాకము రంగులు కోల్పోయి, అశోకచక్రము అగుపించకా, చినిగిపోయి ఒక పాత బట్టవలె కనబడుచున్నది. ప్రతిరోజు సాయంకాలము దించునపుడు కూడా ఎవరిదృష్టిలో పడలేదా? పడినమన పతాకము అంటేనని భీష్మించుకొని కూర్చున్నారా? లక్షలు వెచ్చించి భవనాలు నిర్మించుచున్నా, పురపాలక సంఘము పతాకము తెప్పించుటకు ఇష్టపడలేదా?

జాతీయ పతాకాన్ని చూసి చిన్న పిల్లలు మన మేస్టరు చెప్పిన రంగులు అగుపడలేదే అని అనుకొనుచూ పోవుచున్న వన్నెవేళ తెన్నో ! (క)

బంటుమిల్లి బస్సు ప్రయాణీకుల బాదలు

బంటుమిల్లి, అక్టోబరు 18 : మచిలీపట్నానికు సుమారు 28 కి. మీ.దూరములో బంటుమిల్లి వుంది. మచిలీపట్నం నుంచి బంటుమిల్లి బస్సు ప్రయాణం ఒక గంట సేపు. బంటుమిల్లిలో గల ప్రభుత్వపు కార్యాలయాలు, బ్యాంకులకు మచిలీపట్నం నుంచి ప్రతి దినం వచ్చే ఉద్యోగులకు, అధికారులకు బస్సు సౌకర్యం సక్రమంగా లేక ఇబ్బందులకు గురిఅగుచున్నారు.

ప్రతి దినం మచిలీపట్నం డిపోనుంచి బయల్దేరు బస్సులు ఒక్కొక్క పర్యాయం రద్దు కావటం, చెడి పోడం మొదలైన కారణాల వల్ల బంటుమిల్లిలోని ఆయా కార్యాలయాలకు వేళకు చేరలేక పోతున్నట్లుగా బంటుమిల్లి తాలూకా ప్రయాణీకుల సంఘం కార్యదర్శి శ్రీ టి.ఎస్.వి. శివరామప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఆయన తన ప్రకటనలో బంటుమిల్లి ఇళ్ళ కొరత, మంచినీటి సమస్యల వల్ల ప్రతిదినం ఆయా కార్యాలయ అధికారులు, ఉద్యోగులు తప్పని సరిగా బందరునుంచి రావలసి వస్తోందని తెలిపారు. మచిలీపట్నం నుంచి ఎయా బంటుమిల్లి — గుడివాడ బస్సు ఉదయం 8.30 గంటలకు, మచిలీపట్నం— మల్లం పూడి బస్సు 8.45 గంటలకు , 9 గంటలకు లోగడ మచిలీపట్నం— బంటుమిల్లి బస్సు కలదని,ఇపుడు ఆ బస్సును

కేంద్రం పెత్తనం: ముఖ్యమంత్రి విమర్శ

చిత్తూరు, అక్టోబరు 18.

కేంద్రం పెత్తనం వల్ల రాష్ట్రప్రభుత్వం కూడా ముప్పిపాటిలో లేదా కార్యనిర్వహణ స్వాధీనంలో వున్నదని రాష్ట్ర ప్రజలకు మేలు చేయలేని పరిస్థితిని ఎదుర్కొంటున్నదని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు అన్నారు.

చిత్తూరు చక్కెర ఫ్యాక్టరీ సమీపంలో ఒక కల్యాణ మండపం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం ముఖ్యమంత్రి ఒక బహిరంగ సభలో ప్రసంగించారు.

కేంద్రప్రభుత్వం చెప్పేదొకటి, చేసేదొకటిగా వున్నదని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి భాధపడ ఎదిరించవలసి వస్తున్నదని శ్రీ రామారావు తమ ప్రసంగంలో తీవ్రంగా విమర్శించారు.

రాష్ట్ర ప్రభుత్వానికి అడుగడుగున అవరోధాలు, పరిమితులేనని, ఇందువల్ల చెప్పారు.

ప్రజల్లో అసంతృప్తి పెరిగి పోతున్నదని ముఖ్యమంత్రి అనేదన వ్యక్తం చేశారు. ఇటీవలి రాష్ట్ర ప్రభుత్వం సహాయపడ్డ ఇబ్బందులకు కంట్రాక్టర్లకు లాభం చేకూర్చేందుకు అక్రమాలకు పాల్పడ్డం సందువల్లనే ఈ దుస్థితిలో రాష్ట్రం వున్నదని ముఖ్యమంత్రి అన్నారు.

భారీ వర్షాలవల్ల, వరదల వల్ల రాష్ట్రంలోని 12 జిల్లాలు దెబ్బతిన్నాయని, బాధితుల సహాయార్థం ఉదారంగా విరాళాలు ఇవ్వాలని శ్రీ రామారావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

బహిరంగ సభ తర్వాత ఆయన గాంధీ సెంటర్‌లో తెలుగుదేశం పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ప్రజలు పూలకిరీటం బహూకరించారు. ముఖ్యమంత్రి ఒక హోటల్‌కు కూడా ప్రారంభోత్సవం జరిపారు. (కం)

శ్రీలంకలో ఎమర్జెన్సీ పొడిగింపు

కొలంబో, అక్టోబర్ 18:

శ్రీలంకలో ప్రభుత్వం దేశవ్యాప్తంగా అమల్లో వున్న అత్యవసర పరిస్థితిని మరో నెల్లాళ్ళు పొడిగించింది. దీన్ని 5నెలల క్రితం విధించారు. ప్రతినెలా పొడిగిస్తున్నారు.

ఇదిలా వుండగా శ్రీలంకలోని తమిళ సమైక్య విముక్తి సంఘటన (టల్ఫ) ప్రత్యేక రాష్ట్రం (ఈలం) కోసం అహింసోద్యమాన్ని త్వరలో ప్రారంభిస్తుందని, ఈ సంఘటన ప్రధాన కార్యదర్శి శ్రీ ఏ. అమృతలింగం మద్రాసులో చెప్పారు.

వార్తా బులెటిన్ బ్యూరో మద్రాసులో సమావేశమై కార్యక్రమాన్ని కరారు చేస్తుందని ఆయన తెలిపారు. తమ పార్టీకి దౌర్జన్య వాదులతో సంబంధం వుందన్న ఆరోపణను తోసిపుచ్చారు.

శ్రీలంక సమస్యకు తర్పల్ ద్వారా పరిష్కారం కుదుర్చుతుందన్న ఆశ వున్న గిల్లు తోందని ఆయనఅన్నారు.

డా. స్వామి ప్రకటనతో దేశానికే అప్రతిష్ఠ

న్యూఢిల్లీ, అక్టోబరు 18.

పాకిస్తాన్‌లో సైనిక పాలనం గురించి ఉద్యమం బయలుదేరినప్పటి నుంచీ ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ వీర్ బహదూర్ సింగ్ పదేపదే ఇస్తున్న ప్రకటనలు దేశప్రతిష్ఠను దెబ్బతీస్తున్నాయని జనతా పార్టీ నాయకుడు రాజ్యసభ సభ్యుడు ప్రొఫెసర్ సత్యేంద్ర భట్టాచార్య తీవ్ర అభ్యంతరం తెలిపారు.

ఇలాంటి ప్రకటన చేయడంద్వారా డా. స్వామి దేశానికే అప్రతిష్ఠ తీసుకువచ్చారని ఆయనన్నారు. ఎప్పుడూ అన్యాయానికి నియంతృత్వానికి తలవంచని సరిహద్దు గాంధీ కవియంలో డా. స్వామి ఇటువంటి ప్రకటన చేయడం చాలా విచారకరమని ఆయనన్నారు.

మద్రాసుకు ఎన్టీ ఆర్ ఆగమనం

మద్రాసు, అక్టోబర్ 18:

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు తిరుపతిమండి విస్వ రాత్రి ఇక్కడకు వచ్చారు. ఆయన ఇక్కడ రెండు రోజులు ఉంటారు.

ఆయన తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. జి. రామచంద్రన్‌ను కలుసుకుంటారు. దక్షిణ భారత తలసరి మండలి ప్రతినిధులతో కూడా ఆయన చర్చలు జరుపుతారు.

శ్రీ రామారావు 20వ తేదీ ఉదయం తిరిగి హైదరాబాదు వెడతారు.

లారీ ప్రమాదం: డ్రైవర్ మృతి

హైదరాబాద్, అక్టోబరు 18,

కరీంగుట్ట రోడ్డు మీద ధర్మపురం సమీపంలో ఒక లారీ ప్రమాదం పాలై డ్రైవరు రాములు అక్కడికక్కడ మరణించాడు. అతడు ఉన్న టుండి లారీ ముందుకు వచ్చిన ఒక ఎడ్లను కాపాడబోయినప్పుడు లారీ అదుపు తప్పి కుడివైపుకు పడిపోయింది.

ఈ లారీలో అగ్గిపెట్టెలు ఉన్నాయి. లారీ కోయిల్ పట్టి (శివకాశి) నుండి నాగపూర్ వెళ్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. క్రింద పడిపోవడంతో లారీకి విస్ఫుటంకున్నది. లారీలోని మొత్తం అగ్గి పెట్టెలు, లారీ కాలి బూడిదై పోయాయి. డ్రైవరు కాలి పోయాడు

ఈ సంఘటనలో లారీలో వున్న మొత్తం ఆస్తి నష్టం రు. 4 లక్షల పరకు ఉంటుందని అంచనా.

కాబిన్‌లో కూర్చున్న క్లీనర్ డ్రైవరు ఆర్. శేఖర్ క్షేమంగా ఎడమవైపు తలుపు తెరుచుకుని సురక్షితంగా బయటపడ్డారు.

త్వరలో ఇందిర జయవర్ధనే చర్చలు

కొలంబో, అక్టోబరు 18:

శ్రీలంకలో ఎమర్జెన్సీ సమస్యకు పరిష్కారం కనుగొనడానికి త్వరలో భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ, శ్రీలంక అధ్యక్షుడు శ్రీ జె. ఆర్. జయవర్ధనే కలిసి చర్చలు జరపనున్నారు. కొలంబో నుంచి వెలువడే ఆంగ్ల దినపత్రిక "సన్" ఈ సంగతి తెలియచేసింది.

వచ్చే నెలలో కామన్వెల్త్ అధినేతల సమావేశానికి ఇక్కడ, ఢిల్లీలను దౌత్యవర్గాలస్థాయిలో సంప్రదింపులు జరుగుతున్నాయని కూడా ఆ పత్రిక తెలిపింది. తమిళ అల్పసంఖ్యాకుల సమస్యలు పరిష్కరించేదుకు కాలు చేస్తున్న కృషిని శ్రీ జయవర్ధనే ఈ సమావేశంలో తెలియచేస్తారని తెలియచేసింది.

వెండి, బంగారు ధరలు

బొంబాయి, అక్టోబరు 18

వెండి అరకిలో ధర	రు.	3595.00
ముగింపు ధర	రు.	3590.00
స్టాండర్డు బంగారం	రు.	1860.00
ముగింపు ధర	రు.	1860.00
22 కారట్ల బంగారం	రు.	1705.00
ముగింపు ధర	రు.	1705.00

మొదటిపంట దెబ్బతిన్న ప్రాంతాలలో రెండవపంటకు నీటి సరఫరా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 18:

వరదల మూలంగా రాష్ట్రంలో మొదటి పంట దెబ్బతిన్న ప్రాంతాలన్నింటికీ రెండవ పంటకు నీరు సరఫరా చేయబడుతుందని నీటిపారుదలశాఖమంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి మంగళవారం సాయంత్రము ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు.

వరదలు, భారీవర్షాలవల్ల పంటలకు, రోడ్లకు, భవనాలకు వాటిల్లిన నష్టం ఇంకా మదింపు చేయలేదని ఆయన అన్నారు. ఇప్పటికి అనేక చోట్ల వరద నీరు వుండిపోవడంవల్ల నష్టం అంచనా వేయడానికి ఇంకా నాలుగైదు రోజులు పట్టవచ్చని ఆయన అన్నారు.

భారీ, మధ్యతరహా ప్రాజెక్టు కట్టడాలకు ఎటువంటి నష్టం వాటిల్లి లేదని, చెరువులు, రోడ్లు, పంట నష్టపోయాయని ఆయన వివరించారు.

రోడ్లకు 200 కోట్ల వరకు గండ్లలో 180 గండ్లు తాత్కాలికంగా బాగుచేసి రాకపోకలను పునరుద్ధరించినట్లు ఆయన తెల్పారు. 453 ప్రభుత్వ భవనాలకు నష్టం జరిగిందని అన్నారు.

25 లక్షల ఎకరాల్లో మొదటి పంటకు నష్టం వాటిల్లినట్లు శ్రీ శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు.

ఎలేరు రిజర్వాయర్ శీఘ్రంగా పూర్తి చేయడానికి నిర్ణయించబడిందని, త్వరాభివృద్ధిలో ఎలేరు వరద ప్రమాదం నివారించబడగలదని ఆయన పేర్కొన్నారు.

ఎగువ కాల్వ రిజర్వాయర్ పథకం కూడా త్వరలో పూర్తి చేయడానికి చర్యలు తీసుకోబడతాయని ఆయన వివరించారు. 1977 తుఫాన్ కంటె ఈ ఏడాది ఆగస్టు, అక్టోబర్ వర్షాలు వరదల వల్ల ఆస్తి, పంటలకు తీవ్రనష్టం వాటిల్లిందని శ్రీ శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు.

సహాయ కార్యక్రమాలు: రాష్ట్ర ప్రభుత్వం వెనుకంజపై పెండేకంటి విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 18:

కేంద్రాన్ని విమర్శిస్తూ వట్టివే జాప్యం చేయడం మినహా వరద బాధితులకు తక్షణ సహాయ కార్యక్రమాలను చేపట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం వెనుకంజ వేస్తున్నదని కేంద్ర దేవాదాయశాఖ సహాయమంత్రి శ్రీ పెండేకంటి వెంకట సుబ్బయ్య విమర్శించారు.

